**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ వి.రామ సుబ్రమణీయన్**

**మరియు**

**గౌరవనీయ న్యాయమూర్తి జె. ఉమాదేవి**

**<u>రెఫెర్డ్ కేసు నెంబరు.1/2013</u>**

**<u>ఉత్తర్వు:(గౌరవనీయ</u> న్యాయమూర్తి** *శ్రీ. వి. రామ సుబ్రమణీయన్ గారిచే వెలువరించబడినది.)*

ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అక్కౌంట్స్ ఆఫ్ ఇండియా వారు,చార్టర్డ్ అక్కౌంట్స్ చట్టము 1949 యొక్క విభాగము 21(5) క్రింద ఈ సూచననూ పంపుతూ వృత్తి రీత్యా చెడు ప్రవర్తన రుజువైనందున ప్రతివాదికి వ్యతిరేకముగా జారీ చేసిన మందలించే ఉత్తర్వును రూఢి చేయకోరెను.

2. పిటిషనర్ తరపున న్యాయవాది శ్రీ సి.వి. రాజీవరెడ్డి గారి వాదన విన్నాము. 2013 వ సంవత్సరములో ఈ సూచన లో నోటీసు ఆదేశించబడినది, మరియు సర్వీసెస్ కూడా ఎప్పుడో పూర్తి కాబడినది. కాని, ప్రతివాది హాజరు కావాలని ఇంత వరకు అనుకోలేదు.

3. ప్రతివాదికి వ్యతిరేకముగా చేయబడిన ఆరోపణలు ఈ విధముగా ఉన్నవి. ప్రతివాది భారత్ మెటల్ బాక్స్ లిమిటెడ్ కంపెనీకి ఒకే బ్యాలెన్స్ షీట్ గూర్చి, రెండు ఆడిట్ నివేదికలను ఇచ్చెను. ఒక నివేదికలో కంపెనీ మూత పడినదనియు, వేరొక నివేదికలో కంపెనీ సరిగానే పనిచేయుచున్నదని, సిక్ ఇండస్ట్రియల్ కంపెనీ (ప్రత్యేక నిబంధన ) చట్టము, 1985 యొక్క అర్ధము ప్రకారము, నివేదిక నొసగెను.బ్యాంక్ ఆఫ్ రాజస్థాన్ లిమిటెడ్ వారు ఇన్స్టిట్యూట్ లో పైన చెప్పబడిన దుష్ప్రవర్తనను బట్టి, ఫిర్యాదు చేసిరి. విచారణ నిర్వహించబడెను.1995-96వ సంవత్సరమునకు గాను ఆడిట్ నివేదికను బోర్డు సమావేశములో పూర్తి చేయుచుండగా, కంపెనీ, మూత పడగల పారిశ్రామిక కంపెనీ కాదని, నిర్ణయానికి, వచ్చినట్లుగా ప్రతివాది వివరణ నిచ్చెను.కంపెనీ రిజిస్ట్రేషన్

చేయబడిన తరువాత ఏడు సంవత్సరముల కాలము, గడిచితేనే గానీ, మూత పడే కంపెనీగా నిర్ణయింపబడదనే ఆలోచన వలన ప్రతివాది అట్టి నిర్ణయమునకు వచ్చెనని ప్రకటించెను.

ఈ నివేదికను కంపెనీ బోర్డు స్వీకరించింది.ఆడిట్ నివేదిక కాపీని కూడా బ్యాంకుకు పంపబడెను.కానీ, సంతకము చేసిన తరవాత బ్యాలెన్స్ షీట్ ను పున:పరిశీలన చేయునపుడు, ప్రతివాది తన సీనియర్ సహద్యోగితో సంప్రదించి, భిన్నమైన నిర్ణయమునకు వచ్చెనని పేర్కొనెను.

4. ప్రతివాది సమర్పించిన సంజాయిషీలోనే, ప్రతివాది నిర్లక్ష్యానికి నేరమును చేసేనని స్పష్టముగా తెలియచున్నది.అందువలన, ప్రతివాది పై ఇన్స్టిట్యూట్ వారు విధించిన మందలింపు శిక్ష చాలా స్వల్పమైనది. కాబట్టి మేము దానిని ధృవ పర్చుచున్నాము.మరియు పై విధముగా రెఫరెన్స్ కేసు పరిష్కరించబడినది.

**న్యాయమూర్తి వి. రామసుబ్రమణీయన్**

**జె. ఉమా దేవి, న్యాయమూర్తి**

తేదీ: 20-02-2017

కేఎస్ఎన్